నేడు మన మహబూబ్‌నగర్

# మహానగరోత్సవం



మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 13 (తెలుగుప్రభ): శుక్ర, శని వారాల్లో మన మహబూబ్ నగర్ మహా నగరోత్సవం కార్యక్రమాన్ని పట్టణం లోని శిల్పారామం లో ఉదయం 10.30 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. గురు వారం జిల్లా కలెక్టర్ మహబూబ్ నగర్ కలెక్టర్ కార్యాలయం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో ఈ నెల 14, 15 తేదీలలో నిర్వహించనున్న మన మహబూబ్ నగర్ మహా నగరోత్సవం ఏర్పాట్ల పై అధికారులతో చర్చించారు. వేదిక, స్టాల్ ల ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన తదితర ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..మహబూబ్ నగర్ మున్సిపాలిటీ మహబూబ్‌నగర్ కార్పొరేషన్ గా ఏర్పాటు సందర్భంగా మహబూబ్ నగర్ కార్పొరేషన్ ఆధ్వర్యం లో ఈ నెల 14,15 తేదీల్లో రెండు రోజులు ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమం లో ఫన్ గేమ్స్,మూవీ నైట్,మార్కెట్ స్టాల్‌లు, ఫుడ్ స్టాల్ లు,సాంస్కృతిక, ఎంటర్టైన్మెంట్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కు ఎంట్రీ ఉచితమని, మహబూబ్ నగర్ పట్టణంలోని పుర ప్రముఖులు, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆమె కోరారు.

కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత

# నాయకులందరిది

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి
- కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



మిర్యాలగూడ, ఫిబ్రవరి 13 (తెలుగుప్రభ ): కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, మన ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ మండల పరిధిలోని ఎంపీటీసీ స్థానాలైనటువంటి అవంతిపురం, ఆలగడప, రాయిని పాలెం, కల్వ పెల్లి, ఉట్లపల్లి, తకెళ్ళ పాడు, తడకమళ్ళ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను నాయకుల సమస్యలను, కార్యకర్తలు సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. పార్టీకి, నాయకులకు బలమైన పునాదులు లాంటి వారు కార్యకర్తలు .అలాంటి కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క నాయకుడిది .. అందుకే వారి వద్దకే వచ్చి వారి సమస్యలు తెలుసుకోవాలి అని నిర్ణయించుకున్నాము.కాంగ్రెస్ పార్టీ కోసం కట్టపడి పనిచేసే ప్రతీ కార్యకర్తను గుర్తిస్తాము వారికి అండగా ఉంటామని అన్నారు.అలాగే వారి నుంచి సేకరించిన సమస్యలను మన ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకి, మన జిల్లా మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డికి, ఇరిగేషన్ శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కి,అలాగే మన నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డికి, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ కి తెలియజేసి వారందరి సహాయ సహకారాలతో ప్రతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సమస్యలను పరిష్కరించేలా చేస్తామని అన్నారు.. అలాగే ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతీ పేద వాడికి అందించే విధంగా కృషి చేస్తామని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కావడానికి ఏవిధంగా కష్టపడి పని చేసారో అదే విధంగా రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా పని చేసి కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, వార్డ్ మెంబెర్స్, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక నిల్వలపై

# చట్టపరమైన చర్యలు

అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు



వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 13 (తెలుగుప్రభ): జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక నిల్వలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. గురువారం పెబ్బేరు మండల పరిధిలోని రాంపురం గ్రామ పరిధిలో 45 చోట్ల అక్రమంగా డంపు చేసిన దాదాపు 400 ట్రాక్టర్ల ఇసుకను ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్‌తో కలిసి తనిఖీ సందర్భంగా గుర్తించారు. అక్రమ ఇసుక నిల్వలు ఉన్నాయని తెలిసిన సమాచారం మేరకు తనిఖీ కై వెళ్ళగా అక్రమ ఇసుక నిలువలను గుర్తించారు. అక్రమంగా డంపు చేసిన ఇసుకను వెంటనే సీజ్ చేయాలని, అక్రమంగా నిల్వలు చేసి అమ్ముకుంటున్న వారిని గుర్తించి కేసులు పెట్టాలని ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ ఓనర్లపై కేసులు నమోదు చేయాలని ఆర్డీవో కు సూచించారు. ఇందులో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పెబ్బేరు ఎమ్మార్వో లక్ష్మి తదితరులు ఉన్నారు.

# కామ్రేడ్ ధర్మభిక్షం జయంతిని జయప్రదం చేయండి

సీపీఐ పట్టణ కార్యదర్శి వెంకటేశ్వర్లు




సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 13 (తెలుగుప్రభ): స్వతంత్ర సమరయోధులు తెలంగాణ సాయుధ పోరాట యోధులు గీత పని వారల సంఘం నిర్మాత నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మ భిక్షం103వ జయంతిని జయప్రదం చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో ధర్మబిక్షం భవనంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఉద్యమానికి నాయకత్వం వహించి భూమికోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం అను నినాదంతో తన జీవితాన్ని పేద ప్రజల హక్కుల కోసం పోరాడి గీసే వారికి చెట్టు దున్నేవారికి భూమి అని నినాదంతో ఎంతోమంది విద్యార్థులను, యువకులను, మేధావులను ఉద్యమాన్నికి పురికోల్పి, ఎంతోమంది కమ్యూనిస్టు నాయకులను తయారు చేసిన ఘనత అయది అని అన్నారు. తన బాల్యంలో విద్యార్థులకు సూర్యాపేటలో హాస్టల్ నిర్మించి ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యాబుద్ధులను నేర్పి వారికి స్కాలర్షిప్ ఇచ్చి చదివించిన గొప్ప నాయకుడని అన్నారు. ఈనెల 15న శనివారం 103 వ జయంతి సీపీఐ ఆఫీస్ కామ్రేడ్ ధర్మ బిక్షం భవన్ నందు ఉదయం 10: 30 నిమిషాలకు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారు కావున అన్ని ప్రజా సంఘ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు, విద్యార్థులు, యువకులు, మహిళలు, మేధావులు ఈ కార్యక్రమాన్ని పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అనంతుల మల్లేశ్వరి, సీపీఐ సీనియర్ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, నిమ్మల ప్రభాకర్, దేశగాని హేమలత, అయితగాని కామేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో నీటి కొరత రావొద్దు

మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత



జడ్చర్ల, ఫిబ్రవరి 13 (తెలుగు ప్రభ): వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో నీటి కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. గురువారం మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి అధ్యక్షతన వార్డు కౌన్సిలర్లు, మున్సిపాలిటీ వాటర్ డిపార్ట్ మెంట్ సిబ్బందితో చైర్ పర్సన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఏయే వార్డులలో బోర్ల సమస్యలు, మిషన్ భగీరథ నీళ్లు ఏ విధంగా వస్తున్నాయో వివరాలను వాటర్ డిపార్ట్ మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేయాలని, ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు నేటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ముఖ్యంగా పలు వార్డులలో మిషన్ భగీరథ నీటి పైపుల లీకేజీ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బుక్క మహేష్, కోట్ల ప్రశాంత్ రెడ్డి, రఘురాం గౌడ్, చైతన్య చౌహాన్, కుమ్మరి రాజు, విజయ్, రహీం, నాయకులు కోనేటి నరసింహులు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేత



కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 13 (తెలుగుప్రభ): కొండ మల్లేపల్లి మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు రానున్న పదవ తరగతి పరీక్షల సందర్భంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన కొండ మల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు స్టడీ మెటీరియల్స్ ను ఉపయోగించుకొని పరీక్షలు మంచిగా రాసి అద్భుతమైన ఫలితాలను అందించాలన్నారు. మాజీ వైస్ ఎంపీపీ కాసార్ల వెంకటేశ్వర్లు, కొండ మల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్యా నాయక్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాము, సురేందర్ రెడ్డి, జితేందర్ యాదవ్ పాల్గొన్నారు.

# బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

హుజుర్‌నగర్, ఫిబ్రవరి 13 (తెలుగుప్రభ): పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం ఉమ్మడి ఖమ్మం—వరంగల్—నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో బీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్య రెడ్డి పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారుగా 90 నియోజకవర్గాలలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ జరుగుతున్నాయని, అన్నింటిలో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు అందరూ కూడా కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి,అసెంబ్లీ ప్రభారీ రుక్మారావు, బీజేపీ నాయకురాలు చల్లా శ్రీలతరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అసెంబ్లీ కో ఆర్డినేటర్ బాల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## GSS Infotech Limited

Integrating People, Process and Technology

CIN: L72200TG2003PLC041860
Grd Floor, Wing-B, N heights, Plot No. 12, TSIIC Software Units Layout, Madhapur, Serilingampally, Hyderabad, Rangareddi, Telangana - 500 081, India. Phone:+040 44556600
Website: www.gssinfotech.com, E-mail : company.secretary@gssinfotech.com

డిసెంబర్ 31, 2024తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కాలానికి కన్సాలిడేటెడ్ ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం

(రూపాయలు లక్షలలో వాటా సమాచారం మినహా)

| వివరములు | కన్సాలిడేటెడ్ | | | | | |
|---|---|---|---|---|---|---|
| | ముగిసిన త్రైమాసికం | | | ముగిసిన తొమ్మిది నెలలు | | ముగిసిన సంవత్సరం |
| | 31.12.2024 ఆడిట్ చేయనివి | 30.09.2024 ఆడిట్ చేయనివి | 31.12.2023 ఆడిట్ చేయనివి | 31.12.2024 ఆడిట్ చేయనివి | 31.12.2023 ఆడిట్ చేయనివి | 31.03.2024 ఆడిట్ చేసినవి |
| కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం (నికరం) | 2,092.28 | 3,364.22 | 4,213.69 | 8,436.28 | 13,018.50 | 17,082.04 |
| నికర లాభం / (నష్టం) మినహాయింపదగిన ఐటంలు మరియు పన్నుకు ముందు | (73.77) | 17.63 | 29.01 | (16.37) | 172.37 | 872.93 |
| మినహాయింపదగిన ఐటంలు | - | - | - | - | - | - |
| నికర లాభం / (నష్టం) మినహాయింపదగిన ఐటంలు మరియు పన్ను తరువాత | (88.22) | 10.18 | 10.97 | (67.65) | 59.08 | 745.32 |
| మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి (పన్ను తరువాత కాలానికి లాభం / (నష్టం) మరియు పన్ను తరువాత ఇతర సమగ్ర ఆదాయం కలిగి ఉన్నది) | 42.19 | 76.73 | (17.07) | 129.31 | 219.83 | 954.27 |
| ప్రతి ఈక్విటీ వాటా రాబడి / (నష్టం) (మినహాయింపదగిన ఐటంలకు ముందు) (ముఖ విలువ రూ. 10/- ప్రతి వాటాకు) | | | | | | |
| - బేసిక్ | (0.34) | 0.04 | 0.06 | (0.26) | 0.35 | 4.07 |
| - డైల్యూటెడ్ | (0.34) | 0.04 | 0.06 | (0.26) | 0.30 | 4.07 |
| ప్రతి ఈక్విటీ వాటా రాబడి / (నష్టం) (మినహాయింపదగిన ఐటంల తరువాత) (ముఖ విలువ రూ. 10/- ప్రతి వాటాకు) | | | | | | |
| - బేసిక్ | (0.34) | 0.04 | 0.06 | (0.26) | 0.35 | 4.07 |
| - డైల్యూటెడ్ | (0.34) | 0.04 | 0.06 | (0.26) | 0.30 | 4.07 |

కంపెనీ యొక్క ఆడిట్ చేయని స్టాండ్అలోన్ ఫలితాల యొక్క ముఖ్యమైన సంఖ్యలు ఈ దిగువ విధంగా ఉన్నవి

| వివరములు | ముగిసిన త్రైమాసికం | | | ముగిసిన తొమ్మిది నెలలు | | ముగిసిన సంవత్సరం |
|---|---|---|---|---|---|---|
| | 31.12.2024 ఆడిట్ చేయనివి | 30.09.2024 ఆడిట్ చేయనివి | 31.12.2023 ఆడిట్ చేయనివి | 31.12.2024 ఆడిట్ చేయనివి | 31.12.2023 ఆడిట్ చేయనివి | 31.03.2024 ఆడిట్ చేసినవి |
| కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం (నికరం) | 187.98 | 205.36 | 256.45 | 605.79 | 859.39 | 1,100.99 |
| పన్నుకు ముందు లాభం | 28.40 | 23.79 | 24.61 | 86.06 | 132.26 | 145.86 |
| పన్ను తరువాత లాభం | 14.90 | 17.76 | 5.74 | 39.61 | 25.31 | 30.47 |
| మొత్తం సమగ్ర ఆదాయం | 14.90 | 17.76 | 5.74 | 39.61 | 25.31 | 29.04 |

గమనిక:
1. పైన తెలిపినవి సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్‌ఎక్స్చేంజ్‌లతో సమర్పించిన ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనా యొక్క సారాంశం. ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ (www.gssinfotech.com)లో అందుబాటులో ఉన్నది.
2. ముందు సంవత్సరపు సంఖ్యలు అవసరమైన చోట రీగ్రూప్ చేయబడినవి / తిరిగి వర్గీకరించబడినవి.

By order of the Board
for GSS Infotech Limited
Sd/-
Bhargav Marepally
CEO & Managing Director
DIN: 00505098

Place : Hyderabad
Date : February 13, 2025


# సిరిసిల్లలో రాజీనామా చేసి పోటీ చెయ్

ఎమ్మెల్యే బాలు నాయక్



కొండ మల్లేపల్లి, ఫిబ్రవరి 13 (తెలుగుప్రభ): కేటీఆర్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి సిరిసిల్లలో ఉపఎన్నికలకు రావాలని, కాంగ్రెస్ అభ్యర్థిగా కేకే మహేందర్‌రెడ్డిని గెలిపించుకుంటామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం కొండ మల్లేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేక, మతిభ్రమించి కేటీఆర్ మాట్లాడుతున్నారని, తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు కేటీఆర్ కి లేదని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని వారు తెలిపారు. ప్రజా ధనంతో ప్రతిపక్ష హోదా అనుభవిస్తున్న కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటికి రావాలని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు వారికి ఉచిత కరెంటు, ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలు ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయని కొద్ది నెలల కాలంలోని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని తెలిపారు. పదేళ్లపాటు ఒక తెల్ల రేషన్ కార్డు ఇవ్వని ఘనత కేసీఆర్ దేనని వారు ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు పంపిణీ జరుగుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, పసునూరి యుగేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గంధం సురేష్, ఏకుల సురేష్, జగన్, బూడిద మల్లేష్, ఇస్లావత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన వసతిని కల్పించాలి



చింతపల్లి, ఫిబ్రవరి 13 (తెలుగుప్రభ): మోడల్ స్కూల్స్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వసతి కల్పించాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్స్ జిల్లా అధికారి డిప్యూటీ డైరెక్టర్ దుర్గ ప్రసాద్ కి చింతపల్లి మండల కేంద్రంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలు ప్రారంభించి ఏండ్లు గడుస్తున్నప్పటికీ కూడా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, వసతి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం జరుగుతున్నాయని తక్షణమే అధికారులు స్పందించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విద్యార్థి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అంజయ్య, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఆశ్రని, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు రామావత్ లక్ష్మణ్, నేరల్ల పల్లి జై చరణ్, గణేష్, బ్రహం, పాల్గొన్నారు.


## COUNTRY CLUB HOSPITALITY & HOLIDAYS LIMITED

CIN: L70102TG1991PLC012714
Regd. Office: 'Amrutha Castle', 5-9-16, Saifabad, Opp: Secretariat, Hyderabad – 500063"
Tel: 040-66848888, Fax: 040-66360609 E-mail: contact@countryclubmail.com,
Website: www.countryclubindia.net

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరం కాలానికి ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క నివేదిక

(రూ.లక్షలలో)

| వివరములు | స్టాండ్ అలోన్ | | | కన్సాలిడేటెడ్ | | |
|---|---|---|---|---|---|---|
| | ముగిసిన త్రైమాసికం | | ముగిసిన సం॥ | ముగిసిన త్రైమాసికం | | ముగిసిన సం॥ |
| | 31-12-2024 | 31-12-2023 | 31-03-2024 | 31-12-2024 | 31-12-2023 | 31-03-2024 |
| (ఎ) కార్యకలాపాల నుండి నికర అమ్మకాలు / ఆదాయం | 1,195.98 | 1,452.85 | 6,853.24 | 1,195.98 | 1,452.85 | 6,862.93 |
| లాభం వడ్డీ & మినహాయింపదగిన ఐటంలకు ముందు | (56.55) | (220.16) | 357.33 | (46.80) | (208.91) | (1.98) |
| లాభం (+) /నష్టం(-) సాధారణ కార్యకలాపాల నుండి పన్నుకు ముందు | (105.02) | (297.17) | (19.53) | (95.27) | (285.92) | (378.84) |
| నికర లాభం (+) /నష్టం(-) సాధారణ కార్యకలాపాల నుండి పన్ను తరువాత | (121.98) | (341.36) | (121.74) | (112.23) | (330.11) | (485.87) |
| చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం | 3,269.30 | 3,269.30 | 3,269.30 | 3,269.30 | 3,269.30 | 3,269.30 |
| ప్రతి వాటా ఆర్జనలు (రూ. 2/- ఒక్కొక్కటి) (కొనసాగుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాల కొరకు | | | | | | |
| ప్రతి వాటా ఆర్జనలు (ఇపిఎస్) | | | | | | |
| ఎ) కాలానికి, సంవత్సరం నుండి తేదీకి మరియు ముందు సంవత్సరం కొరకు అసాధారణ ఐటంలకు ముందు | | | | | | |
| బేసిక్ | (0.07) | (0.21) | (0.07) | (0.07) | (0.20) | (0.30) |
| డైల్యూటెడ్ | (0.07) | (0.21) | (0.07) | (0.07) | (0.20) | (0.30) |

గమనిక: పైన తెల్పినవి సెబీ (లిస్టింగ్ మరియు ఇతర డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజీలతో దాఖలు చేయబడిన స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ త్రైమాసిక / వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనా యొక్క సారాంశం. త్రైమాసిక / వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్స్చేంజ్ (www.bseindia.com and nseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ (www.countryclubindia.net) పై కూడా అందుబాటులో ఉన్నది.

For COUNTRY CLUB HOSPITALITY & HOLIDAYS LIMITED
Sd/-
Y. Varun Reddy
Vice Chairman, JMD & COO
DIN: 01905757

Place : Hyderabad
Date : 13-02-2025